APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 02 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 262 | పేజీలు : 12 | వెల : 5/-



వెంకన్న సన్నిధికి 25లక్షల మంది!

2 లో..

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## టెట్ షెడ్యూల్ విడుదల

- జూన్ 16 నుంచి 22 వరకు పరీక్షలు
- ఉదయం, మధ్యాహ్నం షిఫ్టుల్లో నిర్వహణ
- ఆన్‌లైన్ విధానంలోనే పరీక్షలు

2 లో..



## బాల్క సుమన్‌పై రాంగ్ సెక్షన్లు

- గుర్తించిన నాంపల్లి కోర్టు
- సెక్షన్ చెల్లదన్న న్యాయస్థానం
- ఆస్తి ధ్వంసం సెక్షన్ తొలగింపు
- రిమాండ్ రద్దు చేయాలని కోర్టుకు సుమన్ విజ్ఞప్తి

2 లో..



## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు జడ్జిలు

- కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల
- పలువురి పేర్లను సిఫార్సు చేసిన కొలీజియం

2 లో..



# నదీ జలాల వాటాపై రాజీ పడొద్దు!

### మన వాటా మనకు దక్కేలా చర్యలు ఉండాలి

- అంతర్రాష్ట్ర జలాలను డ్యామ్‌ల వారీగా విడుదలకు చర్చించాలి
- వర్షాకాలంలోపు డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి
- పంట మార్పిడి.. వైవిధ్యతపై రైతులకు అవగాహన కల్పించాలి
- హైదరాబాద్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి
- తాగు నీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తవద్దు
- సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో సాగాలి
- వర్షాకాల సన్నద్ధత సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని వాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా జలాలు దక్కేలా చూడాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదే శించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిం డిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్ర జలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటాజలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధ తపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహిం చారు. మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జల విద్యుద త్పత్తికే మహారాష్ట్ర వినియోగిస్తోం దని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్

మిగతా 2వ పేజీలో..



## ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఆదివాసీల సొంతింటి కల నెరవేరుస్తున్నాం
- అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్
- నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం
- జిల్లా పర్యటనలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సిఎం

2 లో..

# తెలంగాణ వచ్చిన రోజు!



- నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ వేడుకలు
- సంబరాల్లో మునిగిపోనున్న యావత్ ప్రజలు
- రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన గులాబీ బాస్
- తెలంగాణ అస్తిత్వం కోల్పోకుండాచూడాలని పిలుపు



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల త్యాగాలను స్మరించుకున్న కేసీఆర్ వారికి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక అవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్యయుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలనలో తీవ్ర వివక్షకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న తెలంగాణను స్వయం పాలనలో ఒక దికూచిలా మార్చుకున్నామని,

మిగతా 2వ పేజీలో..


## త్వరలో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు

- ఈ నెలలో 5 లేదా 6 నోటిఫికేషన్లకు ఛాన్స్
- ప్రస్తుతం 3,800 పోస్టుల భర్తీకి అనుమతులు
- టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి
- కమిషన్‌పై అసత్య ప్రచారాలు సాధారణమని కొట్టివేత



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలోని నిరుద్యోగ నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం ఒక పెద్ద శుభవార్త చెప్పారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో వేగం పెంచడంతో పాటు, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సరికొత్త మార్పులు తీసుకువస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నిరుద్యోగుల్లో నమ్మకం కలిగించేలా పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. తమది చాలా క్లిష్టమైన ఉద్యోగమని, అందరినీ మెప్పించడం సాధ్యం కాదని బుర్రా వెంకటేశం అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం ఎప్పటికీ సాధ్యం కాదని, టీజీపీఎస్సీపై అసత్యాలు ప్రచారం చేసేవారు ఎప్పుడూ ఉంటారని అన్నారు. ఈ నెలలో 5 నుంచి 6

మిగతా 2వ పేజీలో..



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**అమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం**

శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్‌లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి.

2 లో..



## తెలంగాణలో బిజెపికి అధికారం కల్ల

- మతం పేరుతో రాజకీయాలు తగవు
- సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని విమర్శలు

2 లో..



## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా పట్టివేత

- 11మంది నిర్వాహకుల అరెస్ట్

2 లో..


## బార్‌లో యువకుల మధ్య గొడవ

- యువతిని కారుతో ఢీకొని చంపిన దుండగులు

2 లో..

## ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని..ఆయా రాష్ట్రాలు కొన్నదానికి మాత్రమేరీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలుకుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో

మిగతా 2వ పేజీలో..

## రాయదుర్గంలో భూముల ధరలకు రెక్కలు

- ఎకరాకు రూ.204 కోట్లు పలికిన ధర

2 లో..

## తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

- హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?
- తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా
- బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట, నీలగిరివార్త :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ 'నవ నిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు

మిగతా 2వ పేజీలో..

# పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం

- పేదరికం లేని సమాజమే తన లక్ష్యం
- తునిలో పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు



**కాకినాడ, నీలగిరివార్త :** పేదవాడి ఇంటికెళ్లి పెన్షన్ ఇస్తే.. ఆ ఆనందమే వేరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అందుకే బటన్ నొక్కడానికి ఇష్టపడట్లేదని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం చూడాలనేది తమ ప్రభుత్వ కల అని ఉద్ఘాటించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో సీఎం సోమవారం పర్యటించారు. తుని నియోజకవర్గం, చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పెన్షన్ల ద్వారా 62.34 లక్షల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోతే రద్దుచేశారని తెలిపారు. ఒక్కో కుటుంబానికి 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అసెంబ్లీలో మహిళలకు 33 శాతం సీట్లు ఇచ్చి రాజకీయంగా ఎదిగేలా చేస్తామని వ్యాఖ్యానించారు. రైతుల ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ ధరలు పెరిగినా మహిళలకు ఉచిత సిలిండర్లు సరఫరా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలవద్దని తాను, పవన్ కల్యాణ్ కలిశామని ప్రస్తావించారు. మూడు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లామని.. మూడు పార్టీలు కలిసింది ఈ జూన్‌లోనే అని చెప్పారు. జూన్ నెలకో ప్రత్యేకత ఉందని చంద్ర బాబు పేర్కొన్నారు. తుని తెలుగుదేశం

మిగతా 2వ పేజీలో..



## ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే
- ఇక్కడ వేలు పెడతా.. గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
- పవన్ కళ్యాణ్‌కు టీఆర్ఎస్ అధినేత్రి కవిత హెచ్చరిక

2 లో..



## పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

- నేటి సభకు అనుమతి నిరాకరణ
- తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఎఫెక్ట్

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

- పేచీ కేవలం అక్కడి నాయకులతోనే
- ఇక్కడ వేలుపెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం
- పవన్ కళ్యాణ్‌కు టీఆర్ఎస్ అధినేత్రి కవిత హెచ్చరిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**


ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర



ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు. టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

## టెట్ షెడ్యూల్ విడుదల

**జూన్ 16 నుంచి 22 వరకు పరీక్షలు**



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2026 షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. ఈ పరీక్షలు జూన్ 16 నుంచి జూన్ 22 వరకు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం షిఫ్ట్ 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 2 నుంచి 4.30 గంటల వరకు ఉంటుంది. పరీక్షలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. పేపర్-1, పేపర్-2 పరీక్షల తేదీలతోపాటు ఉత్తీర్ణత ప్రమాణాలనుకూడా అధికారులు వెల్లడించారు. పరీక్ష మొత్తం 150 మార్కులకు నిర్వహిస్తారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులు సాధించాలి.బీసీ అభ్యర్థులు 50 శాతం మార్కులు పొందాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు 40 శాతం మార్కులు సాధిస్తే అర్హత పొందుతారు.

## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు జడ్జిలు

**కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** సుప్రీంకోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి.మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్, జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

## బాల్క సుమన్‌పై రాంగ్ సెక్షన్లు

**సెక్షన్ చెల్లదన్న నాంపల్లి కోర్టు.. ఆస్తి ధ్వంసం సెక్షన్ తొలగింపు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** సింగరేణి కార్యాలయంపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్టయిన బాల్క సుమన్ వ్యవహారంలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. అతడిపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం సెక్షన్ వర్తించదని నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది. బాల్క సుమన్‌పై కేసులో 2 సెక్షన్లు మాత్రమే వర్తిస్తాయని కోర్టు వెల్లడించింది. అతడిపై నమోదు చేసిన మిగిలిన సెక్షన్లను నాంపల్లి కోర్టు తొలగించింది. బాల్క సుమన్‌పై నమోదైన కేసు నేపథ్యంలో సోమవారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. సుమన్ రిమాండ్ రిజక్ట్ కోరుతూ మెమోను దాఖలు చేశారు.

## తెలంగాణలో బిజెపికి అధికారం కల్ల

**సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని విమర్శలు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** మతపరమైన విభజన పైన.. మతం అనే సౌధంపైన భాజపా నిలబడి ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ముగ్దూం భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో కూనంనేని మాట్లాడారు. భాజపా తెలంగాణాలో దండయాత్ర, జైత్రయాత్ర చేయబోతోందని ఆ పార్టీ నేతలు ఊదరగొడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కొన్ని సీట్లు గెలవొచ్చేమో కానీ అధికారంలోకి రావడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## రాయదుర్గంలో భూముల ధరలకు రెక్కలు

**ఎకరాకు రూ.204 కోట్లు పలికిన ధర**

**హైదరాబాద్, నీలగిరివార్త :** రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి ఆకాశాన్ని తాకాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన భూముల వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర పలికింది. దీంతో ఐటీ కారిడార్‌లో భూములకు ఉన్న భారీ డిమాండ్ మరోసారి స్పష్టమైంది. తాజాగా టీజీఐఐసీ 5.09 ఎకరాల భూమిని వేలానికి పెట్టగా, ఈ వేలం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఇదిలా ఉండగా, కేవలం రెండు రోజుల క్రితమే నిర్వహించిన మరో భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు ధర పలికింది. ఆ వేలం ద్వారా టీజీఐఐసీకి రూ.1,490 కోట్ల ఆదాయం లభించింది.

## వెంకన్న సన్నిధికి 25లక్షల మంది!

**మేలో రికార్డు స్థాయిలో తిరుమలకు భక్తులు**

**తిరుమల, నీలగిరివార్త :** తిరుమలలో మే నెలలో రికార్డు స్థాయిలో భక్తులు కలియుగదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేసవి సెలవులు కావడం,విద్యాసంస్థలకు విరామం రావడంతో దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టీటీడీ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మే నెలలో తిరుమల శ్రీవారిని 25,46,168 మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి రూ.120.28 కోట్ల ఆదాయం లభించింది.

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**అమెరికా దళాల దాడులతో మొదటికొచ్చిన వ్యవహారం**

**వాషింగ్టన్, నీలగిరివార్త డెస్క్ :** శాంతి ఒప్పందం ఓ కొలిక్కి వచ్చిందనుకొనేలోపే పశ్చిమాసియా మళ్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దళాలు ఇరాన్‌లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక లక్ష్యాలపై దాడులు చేశాయి. ఆత్మరక్షణ కోసం ఈ దాడులు చేపట్టినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్‌వేదికగా పోస్టు చేసింది.అంతర్జాతీయ జలాలపై ప్రయాణిస్తున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్లు పేర్కొంది. వీటి నుంచి తమ యుద్ధ నౌకలకు ముప్పు పొంచి ఉన్నట్లు తెలిపింది. సిరిక్ ద్వీపంలోని టెలికామ్ టవర్స్‌పై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ వెల్లడించింది. దీనికి ప్రతిగా అగ్రరాజ్యం దాడికి వాడిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకొన్నామని ప్రకటించింది. ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ప్రతిదాడి చేశారని తెలిపింది. కానీ, ఏ బేస్‌పై దాడి చేశారో మాత్రం వెల్లడించలేదు. అయితే అంతకు కొన్ని గంటల ముందు కువైట్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ దాడులను గుర్తించి యాక్టివేట్ అయినట్లు వార్తలొచ్చాయి.

## పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం

మొదటిపేజీ తరువాయి..

పార్టీకి కంచుకోట అని తెలిపారు. దుర్మార్గులతో యుద్ధం చేయాల్సి వస్తోందని అన్నారు. కత్తులు, కటారాలు తీసుకొచ్చినా ఫర్వాలేదు.. ఇక్కడ తానున్నానని తెలిపారు. రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. నంద్యాలలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైసీపీ నేతలే ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఆ నెపాన్ని టీడీపీపై నెట్టాలని చూశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**జిల్లా పర్యటనలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సిఎం రేవంత్**

**ఆదిలాబాద్, నీలగిరివార్త :** ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదిలాబాద్ ఆదివాసీల సొంతింటి కల నెరవేరాలని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేదలకు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.కాగజ్‌నగర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తండాలు, గూడేల్లో ఉండే అర్హులైన ఆదివాసీ బిడ్డల కోసం స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి. గుడిసెలులేని ఆదిలాబాద్ జిల్లాను నేను చూడాలనుకుంటున్నా. రాష్ట్రంలో సెప్టెంబర్ 17న మరో లక్ష గృహప్రవేశాలు చేస్తాం. కొత్తగా మరో రెండున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఈ వేదిక నుంచే మంజూరు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. కాళేశ్వరంలో పెట్టిన రూ. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్‌లోని



ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌లోని 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కోసం మహారాష్ట్ర సీఎంకు లేఖ రాశాను. అయినా అక్కడి నుంచి స్పందన లేదు. తెలంగాణ సీఎం అంటే మహారాష్ట్ర సీఎంకు ఎందుకుంత చిన్నచూపు అని అన్నారు. సమస్య పరిష్కరించడానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలని మరోమారు డిమాండ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం తెలంగాణలోని 7 గ్రామాలను ఏపీలో కలపలేదా? తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు వల్ల మహారాష్ట్రకు కలిగే నష్టాన్ని భరిస్తాం. మహారాష్ట్ర నుంచి 2వేల ఎకరాలు మాత్రమే అడుగుతున్నాం అని అన్నారు.

## తెలంగాణ వచ్చిన రోజు!

మొదటిపేజీ తరువాయి..

'పరిపాలన చేతగాదు' అని విమర్శించిన నోళ్లు మూతపడేలా ప్రగతి పాలనను అందించామని గులాబీ అధినేత గుర్తు చేశారు. నూతన రాష్ట్రంగా ఏర్పాటైన పదేండ్ల కాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని కేసీఆర్ వివరించారు. సాగునీరు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య వైద్యం తదితర సంక్షేమ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతి నేడు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ కేసీఆర్ తెలిపారు. ఒకప్పుడు ఎడారిలా మారిన తెలంగాణను.. నేడు కోటి ఎకరాల మాగాణంగా మార్చి, అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఘనత నాటి పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని కేసీఆర్ ఘంటాపథంగా చెప్పారు. ప్రగతికి చిరునామాగా మారిన తెలంగాణ అస్తిత్వం తిరిగి మరోసారి ప్రమాదంలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సమాజాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ హెచ్చరించారు. ప్రతీప శక్తుల నుండి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని కేసీఆర్ సూచించారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రక్షణ కవచంగా నిలుస్తుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. స్వరాష్ట్ర సాధనలోనూ, ఆ



తర్వాతి పదేండ్ల పునర్నిర్మాణం లోనూ చూపిన స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలనీ కోరిన ఆయన.. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత గుణాత్మకంగా పెరిగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకోవాలనీ సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, వారిలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందని కేసీఆర్ మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణ రైతన్న సంక్షేమం వ్యవసాయాభివృద్ధి నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించకూడదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం నిరంతరం ప్రగతి పథంలో దూసుకుపోవాలని, పచ్చని పాడి పంటలతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆకాంక్షించారు. రైతాంగం, శ్రమజీవులు, సబ్బండ వర్గాలు, సకల జనుల జీవితాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు కేసీఆర్ పేర్కొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా పట్టివేత

**11మంది నిర్వాహకుల అరెస్ట్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సీఐడీ చీఫ్ చారు సిన్హా ఆధ్వర్యంలో కీలక ఆపరేషన్ నిర్వహించారు. మొత్తం 11 మంది నిర్వాహకులను అధికారులు అరెస్టు చేశారు.వీరిలో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల వ్యక్తులు కూడా ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. కరీంనగర్‌లో నమోదైన డాఫాబెట్ కేసును ఛేదించామని తెలిపారు.46 మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్‌ను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. ఈ కేసులో ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ఆర్గనైజర్లు రోజుకు రూ.8 నుంచి రూ.10 లక్షలు సంపాదిస్తున్నారని అన్నారు. 40 మంది అధికారులు ఈ కేసును విచారణ చేశారని వెల్లడించారు. 15 రోజుల సీఐడీ ఆపరేషన్‌లో ఢిల్లీ, గుజరాత్, పంజాబ్‌లో 11 మందిని అరెస్ట్ చేశారని చెప్పారు. ఇది ఒక ఇంటర్నేషనల్ బెట్టింగ్ దందా అని తెలిపారు.

## బార్‌లో యువకుల మధ్య గొడవ

**యువతిని కారుతో ఢీకొని చంపిన దుండగులు**

**చెన్నై, నీలగిరివార్త డెస్క్:** ఓ బార్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన గొడవ 18 ఏళ్ల యువతి ప్రాణం తీసింది. ఈ ఘటన చెన్నై నగరంలో చోటుచేసుకుంది. నిందితులైన బాలమురుగన్ (21), జోశ్వ (19), కిషోర్ కుమార్ (19) లను పోలీసులు అరెస్టు చేశారు. మృతురాలు విల్లుపురం జిల్లాలో నివసిస్తున్న శ్రీలంక శరణార్థి యాన్సీ (18)గా గుర్తించారు. విల్లుపూరం జిల్లాలో నివాసం ఉండే యాన్సీ, ఆమె స్నేహితులు చెన్నైలోని ఓ ప్రైవేట్ బార్‌కి వెళ్లారు. అక్కడ యాన్సీ గ్రూప్ డ్యాన్స్ చేస్తుండగా..పురుషుల బృందం వాగ్వాదం పెట్టుకుంది. చిన్నపాటి గొడవ చిలికి చిలికి పెద్ద ఘర్షణగా మారింది. బౌన్సర్లు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. యాన్సీ, తన స్నేహితురాలితో కలిసి ద్విచక్ర వాహనంపై తన నివాసానికి బయలుదేరింది. మార్గం మధ్యలో వారి బైక్‌ను ప్రత్యర్థులు కారుతో ఢీకొట్టారు. యాన్సీ స్నేహితులు కారుపై రాళ్లు విసరడంతోనే ..వారు ఢీకొట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటనలో తీవ్రంగా గాయపడిన యాన్సీ అక్కడికక్కడే మృతిచెందంగా స్నేహితురాలు గాయపడింది. నిందితులను కఠిన శిక్ష విధించాలని మృతురాలి కుటుంబం కోరింది. 18 ఏళ్లలోపు వారిని బార్‌లోకి అనుమతించినందుకు అధికారులు ఆ ప్రైవేట్ బార్‌ను సీజ్ చేశారు.

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంటపడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు.తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

**నేటి సభకు అనుమతి నిరాకరణ**

**హైదరాబాద్, నీలగిరివార్త :**

జనసేనాని,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలంగాణ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన జనసేన నవనిర్మాణ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా జనసేన సభకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కోర్టును ఆశ్రయించారు జనసేన నేతలు. నవనిర్మాణ సభకు కోర్టులో అనుమతి లభిస్తుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది.జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంపై పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుంది.. అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు.

## నదీ జలాలపై రాజీ పడొద్దు!

మొదటిపేజీ తరువాయి..

సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరినది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని, అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలామళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పైఅధికారులను ఆరా తీశారు. గతంలో కడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు.ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## త్వరలో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు

మొదటిపేజీ తరువాయి..

నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి ప్రస్తుతం 3,800 ఉద్యోగ పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చాయని చైర్మన్ తెలిపారు. అటవీ శాఖలో 3,093 పోస్టులను భర్తీ చేస్తామన్నారు. సింగిల్ పోస్ట్ ఖాళీలు 25 ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీ కోసం ఇకపై క్రమంతప్పకుండా రెగ్యులర్ గా నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రతి నెల సగటున మూడు నోటిఫికేషన్లు ఇస్తామని, రేపే మూడు కొత్త నోటిఫికేషన్లను విడుదల చేస్తున్నామని ఆయన ప్రకటించారు. ఉద్యోగ నియామక ప్రక్రియ ఏది ప్రారంభించినా, దానిని గరిష్టంగా ఒక ఏడాది లోపే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అలాగే.. ఇకపైనిర్వహించే నియామక పరీక్షలన్నీ పూర్తిగా కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ మోడ్ లోనే జరుగుతాయని తెలిపారు. దీనివల్ల పేపర్ లీకేజీలకు అవకాశం ఉండదని, పరీక్ష పేపర్‌ను ముందే తయారు చేయడం అనేది ఇకపై ఉండదని చెప్పారు.

## తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి..

క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మిస్తాం : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :**

నియోజకవర్గంలో అర్హతలు కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం నడిగూడెం మండలంలోని కాగిత రామచంద్రపురంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల కు గృహప్రవేశాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతలు ఉన్న ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేసే బాధ్యత నాదేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు మంజూరు చేస్తూ పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. విడతలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన గృహ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రామచంద్రపురం , నడిగూడెం,కేశవపురం , వేణుగోపాలపురం, బృందావనపురం, సర్పంచులు చక్రాల పిచ్చయ్య,దున్నా శ్రీనివాస్,గోసుల రాజేష్,వేల్పుల సోమయ్య,కంభంపాటి సరిత చైతన్య, పిఎసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి,మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దేవబత్తిని రమేష్ ప్రసాద్ అరుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి,రాముని విజయవర్ధన్ రెడ్డి, మొక్క బిక్షపతి,గడ్డం మల్లేష్ యాదవ్,ముదిరెడ్డి వెంకట్ రెడ్డి, పాతకోట్ల నాగేశ్వరరావు, ఎలుగూరి నాగరాజు, దున్న లింగయ్య,గ్రామశాఖ అధ్యక్షులు గురువారెడ్డి,సొమగాని రవి,కాసాని శివలింగం, భారీ వెంకన్న, చేకూరి శివ,కాసాని శివకృష్ణ,మంచికంటి వెంకటరెడ్డి,బందారపు మల్లికార్జున్,తహసిల్దార్ సూరయ్య,ఎంపీడీవో మాల్సుర్ నాయక్ హౌసింగ్ అధికారులు జై మూర్తి, లలిత, పిఆర్ డిఇ హర్ష, ఏఈ లావణ్య,పంచాయతీ కార్యదర్శి పృథ్వి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు..





# మానవత్వం చాటుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### రోడ్డు ప్రమాద క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలింపు

### మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రోడ్డుపై వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఒకదానికొకటి ఢీకొన్నాయి.?ఈ ప్రమాదంలో బైక్‌లపై ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే స్పందించారు. తన కాన్వాయ్‌ను ఆపి, క్షతగాత్రుల వద్దకు వెళ్లారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా, గాయపడిన వారిని స్వయంగా తన సొంత వాహనంలోనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.?అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, క్షతగాత్రులకు అత్యవసరంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారికి ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రమాద సమయంలో ప్రజాప్రతినిధిగా కాకుండా, ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా స్పందించి సకాలంలో ఆసుపత్రికి చేర్చిన ఎమ్మెల్యే మానవత్వాన్ని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు అభినందిస్తున్నారు.





# గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించే వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలి

### పంచాయితీ సిబ్బందిని రెండవ పి.ఆర్.సి. లో గుర్తించాలని

### సీ.ఐ.టీ.యూ.జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్. ఎం.పీ.ఓ. కు వినతి పత్రం అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 1**

మునగాల:గ్రామపంచాయతీ ఎంప్లాయి అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మునగాల ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించి అనంతరం ఎంపీ ఓ నరేష్ వినతి పత్రం అందచేయడం జరిగినది. ఈసందర్భంగా సిఐటియు జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ,గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటూ వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా అటువంటి పారిశుద్ధ్య కార్మికులు ఏళ్ల తరబడి పనిచేసిన పనికి భద్రత, పర్మినెంట్,కనీస వేతనాలు, పిఎఫ్,ఈఎస్ఐ, ప్రమాద భీమ లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు. జీవో నెంబర్ 51 సవరణ, మల్టీపర్ వర్కర్స్ విధానం రద్దు చేయాలి. కారోబర్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కలిపించాలి.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో వర్తించి న విధంగా పంచాయతీ సిబ్బంది అందరూ చేసి కనీస వేతన అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినారం. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులను ఎల్ నాగార్జున, డి రవి, డి గురువమ్మ,రేణుక, ఎం వెంకన్న, ఉదయమా, బి సైదులు, టి చంద్రశేఖర్,ఎం ముత్తయ్య, జి ప్రసాద్,డి వసరాం, ఆర్ గోపయ్య, పేర్ల వీరబాబు, గద్దల శ్రీను,యస్ రఘు, బి పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డీవో ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసిన సిడిపిఓ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్డీవో పద్మ ప్రియ ను దేవరకొండ సిడిపిఓ చంద్రకళ సోమవారం ప్రజావాణి కార్యక్రమాల్లో పాల్గొని మర్యాదపూర్వకంగా కలిసి ఆర్డీవో కు మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామ గ్రామాన తాండ తాండన తీసుకెళ్లాలని సిడిపిఓ కు సూచించారు.




# 8 నెలల పాటు ముఖం చాటేసిన వీఆర్వోకు రెడ్ కార్పెట్.. డిప్యూటీ తహసిల్దార్ అక్రమ లీలలపై 'ప్రజాబలం సంఘం' ఆగ్రహం!

### కలెక్టర్ ఆదేశాలు లేకుండా వీఆర్వో రవిశంకర్‌ను విధుల్లోకి ఎలా తీసుకుంటారు?

### డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జునపై విచారణ జరపాలి: జిల్లా అధ్యక్షుడు జి. అబ్దుల్ గఫూర్ డిమాండ్.

**నీలగిరి వార్త:**



గార్లదిన్నె మండల రెవెన్యూ శాఖలో నిబంధనలను తుంగలో తొక్కి, అక్రమాలకు తెరలేపిన అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని "ప్రజాబలం సంఘం" జిల్లా అధ్యక్షుడు జి. అబ్దుల్ గఫూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. 8 నెలలుగా విధులకు రాకుండా దుమ్మా కొట్టిన వీఆర్వో రవిశంకర్‌పై అప్పటి తహసిల్దార్ ఆర్డీవోకు రిపోర్ట్ ఇచ్చారు. అయితే, ఆయన బదిలీ కాగానే, కలెక్టరేట్ నుండి ఎలాంటి ఆర్డర్స్ లేకుండానే డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జున ఆ వీఆర్వోను అక్రమంగా విధుల్లోకి తీసుకున్నారు. దీని వెనుక పెద్ద ఎత్తున అవినీతి చేతులు మారింది. నిబంధనలు ఉల్లంఘించిన వీఆర్వో రవిశంకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి. అడ్డదారిలో అతన్ని చేర్చుకున్న డిప్యూటీ తహసిల్దార్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ అవినీతి వ్యవహారంపై జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే, ప్రజాబలం సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని అబ్దుల్ గఫూర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాబలం సంఘం. మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మేఘన విరతేజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంధం రమేష్, అనంతపురం జిల్లా అధ్యక్షులు జి అబ్దుల్ గఫూర్, జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.


# శుభాకాంక్షలు

**హయత్ నగర్ నీలగిరి వార్త:**

నేడు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్.



# పదవి విరమణ ఉద్యోగానికి గాని జీవితానికి కాదు

## విద్యుత్ శాఖలో 36 సంవత్సరాలుగా వివిధ హోదాలో సేవలు అందించిన కేఎల్ శ్రీనివాస్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 01:**

పదవి విరమణ ఉద్యోగానికే గాని జీవితానికి కాదని మిగిలిన శేషా జీవితాన్ని కుటుంబ సభ్యుల మధ్య హాయిగా గడపాలని, టీజీఎస్ పీడీసీఎల్ సీఎండీ, జీటేష్ పాటిల్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ లో 36 సంవత్సరాల పాటు, ఏఈ, ఏడిగా, విజిలెన్స్ అధికారిగా, వివిధ హోదాలో సమర్థవంతంగా విధులను నిర్వహించి ప్రజలకు,ఇటు ప్రభుత్వానికి, శ్రీనివాసరావు చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. విద్యుత్ శాఖలో ఏడీగా హోదాలో పదవి విరమణ చేసిన సందర్భంగా, సిఎండి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా, ఎండనక, వాననక, పండగలు సెలవులను సైతం లెక్కచేయకుండా, 36 సంవత్సరాల పాటు విద్యుత్ శాఖలో, ఎలాంటి మచ్చ లేకుండా సమర్థవంతంగా, విధులు నిర్వహించి ఈరోజు పదవి విరమణ పొందడం బాధాకరంగా ఉందన్నారు, ఆనాటి జేసీఏ సాటి ఉద్యోగస్తులకు అధికారులకు సహాయంతో ఉద్యోగ ధర్మాన్ని అని అనుసరించిన వాడు, శ్రీనివాస్ అని కొనియాడారు, విద్యుత్ శాఖ ప్రభుత్వ ఖజానాకు, విజిలెన్స్ విభాగంలో పనిచేసినప్పుడు, మొండి బకాయిలను సైతం వసూలు చేసి, సంస్థకు ఆర్థికంగా,అండగా నిలిచారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు, పాతబస్తీలో సైతం ఎదురు నిర్వహించినప్పుడు శ్రీనివాసు, ఎలాంటి అధైర్య పడకుండా, మొండి బకాయిలను వసూలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు, కొన్ని సందర్భాల్లో ఆయన పై దాడులు చేసేందుకు ప్రయత్నించిన శ్రీనివాస్ మొక్క పోయిన ధైర్యంతో, విధులను సక్రమంగా నిర్వహించారని ఆయన తెలిపారు, ఇలాంటి ఉద్యోగి నేడు మన మధ్య ఉండకపోవడం కొత్త బాధగా ఉందని, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగి, ఎన్నిటికైనా పదవీ విరమణ చేయాల్సింది ఉంటుందని, ఆయన ఈ




సందర్భంగా గుర్తు చేశారు, అనంతరం కే ఎల్ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, ఉద్యోగులమంతా మీ వెంట ఉంటామని ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**



విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో సోమవారం రోజున చోటుచేసుకుంది. టేకులపల్లి అంజయ్య సన్నాఫ్ మల్లయ్య అనే వ్యక్తి ఉదయాన్నే వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వచ్చి కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటిపై నీరు కొడుతుండగా ఇంటిపై ఉన్న మెయిన్ వైర్లు ఎర్త్ రావడంతో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అంజయ్య చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఇంటి పెద్దగా కుటుంబాన్ని పోషిస్తున్న అంజయ్య మృతి చెందడంతో కుటుంబ జీవనం సాగే పరిస్థితిలో లేదని అందుకుగాను విద్యుత్ సంబంధిత అధికారులు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

# శక్రు తండాలో వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

## పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జిల్లా కలెక్టర్

**దేవరకొండ నీలగిరి వార్త**

పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం దేవరకొండ నియోజకవర్గంలో వేగంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా దేవరకొండ మండలం, శక్రు తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.?ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఇండ్లను ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# స్మశాన వాటిక అభివృద్ధికి మున్సిపాలిటీ పూర్తి సహకారం

## చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



8వ వార్డు మున్సిపల్ స్మశాన వాటిక అభివృద్ధిని మున్సిపాలిటీ అడ్డుకుంటోందనే ప్రచారం పూర్తిగా అవాస్తవం.జూన్ 5న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశానికే తొలి ప్రాధాన్యత.జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నిబంధనల ప్రకారం అనుమతులు రాగానే తదుపరి చర్యలు వేగవంతం. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో ఉంది.అన్ని అనుమతులు పూర్తి కాగానే నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు పూర్తి నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తాం.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ధ్యేయం. ప్రజల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. త్వరలోనే ఈ స్మశాన వాటికను అన్ని హంగులతో ఆదర్శవంతమైన సదుపాయంగా తీర్చిదిద్దుతాం అని మున్సిపల్ చైర్ పర్సన్ పేర్కొన్నారు.

# బండారి రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో లింగాపూర్ గ్రామానికి చెందిన బండారి రాజారెడ్డి కుటుంబాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. లింగాపూర్ శివారులో జరిగిన బండారి రాజారెడ్డి హత్యకు గురైన బండారి రాజారెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ యొక్క హత్య చాలా బాధాకరమని, వారి కుటుంబానికి ఇది తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు, సలీం, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబు,డీసీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి,క్రిడా అధ్యక్షులు నర్సా గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు నర్సల్లా మహేష్, శశి, ఉన్నారు.



# మానవత్వం చాటుకున్న కామారెడ్డి జిల్లా ఎస్పీ

## బాధితుడి వద్దకే వెళ్లి ఫిర్యాదు స్వీకరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒక అపూర్వమైన సంఘటన చోటుచేసుకుంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న జిల్లా ఎస్పీ తన మానవత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే సోమవారం (01-06-2026) జిల్లా పోలీస్ కార్యాలయానికి ఒక ఫిర్యాదుదారుడు వచ్చారు. అయితే, ఆయన తీవ్రమైన అనారోగ్యం లేదా శారీరక ఇబ్బంది వల్ల నడవలేని స్థితిలో ఉండి, కార్యాలయం లోపలికి రాలేక రిసెప్షన్ ముంగటనే కూర్చుండిపోయారు.సరిగ్గా అదే సమయంలో అక్కడికి వచ్చిన జిల్లా ఎస్పీ ఆ బాధితుడిని గమనించారు.ఏమాత్రం ఆలస్యం చేయకుండా, స్వయంగా ఆయనే బాధితుడి వద్దకు నడుచుకుంటూ వెళ్లారు. ఎంతో ఓపికగా వారి సమస్యలను, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుడి నుండి ఫిర్యాదు పత్రాన్ని స్వయంగా స్వీకరించారు. తక్షణ చర్యలకు ఆదేశం: బాధితుడి సమస్యపై స్పందించిన ఎస్పీ , తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారిని ఆదేశించారు. బాధితులకు అండగా నిలవడంలో పోలీసులు ఎప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా నిరూపించారు.



# చంద్రగిరి గ్రామంలో 17 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన 17 ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కొత్త గృహాల్లోకి ప్రవేశించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం సంతోషకరమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అందరూ సహకరించాలని వారు కోరారు.









# అనంతపల్లి గ్రామంలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశం చేసిన గ్రామ సర్పంచ్ బాబు


రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశాలలో భాగంగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో గృహ ప్రవేశాలు చేయడం జరిగింది ఇందులో కట్కూరి గౌతమి, కవ్వంపల్లి మంగ, కంబాల లక్ష్మీదేవి పోలే అంజవ్వ నాలుగు ఇందిరమ్మ గృహ ప్రవేశాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్, కంబాల లక్ష్మి మొగ్గయ్య, ఐతం లహరి శ్రీనివాసు ఐతం అంజయ్య గ్రామ కార్యదర్శి కవిత మరియు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గసికంటి మల్లయ్య, బుర్ర లావణ్య, ఆశ వర్కర్ యశోద, ఐతం శంకరయ్య, గసికంటి రాజు, కవ్వంపెల్లి మల్లేశం రమేష్ తదితరులు పాల్గొన్నారు.













# ఈహెచ్‌ఎస్ పెన్షనర్లకు ఉచితంగా ఇవ్వాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి ,**

## .రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రఅడిషనల్ సెక్రెటరీ జనరల్ జనపాల వెంకటయ్య.



ఈఎచ్ఎస్ కోసం సర్వీసులో ఉన్నవారికి మరియు పెన్షనర్లకు 1.5% ఒకే విధంగా పర్సంటేజ్ కట్ చేయడం సమంజసం కాదు. ఎందుకంటే పెన్షనర్ల ఇంట్లో అందరూ మేజర్లే ఉంటారు. ఈ ఇద్దరు మాత్రమే ఉంటారు లేక ఒకరు కూడా ఉన్న సందర్భాలు కూడా ఉన్నాయి. మరియు పెన్షనర్లు అనేక రోగాలు కిడ్నీలు గాని ఊపిరితిత్తులు గాని గుండె గానీ అనేక రకాలైన రోగాలతో బాధపడుతూ ఉంటారు. కాబట్టి పెన్షనర్లు (సీనియర్ సిటిజన్) కాబట్టి వీరికి ఉచితంగా ఈ హెచ్ ఎస్‌లిఇవ్వాలి. మరియు తప్పని పరిస్థితిలో పెన్షనర్లకు 0.5% కట్ చేయాలి. సర్వీస్ లో ఉన్న వారు కూడా లిభార్య భర్తలు ఉద్యోగం చేసినట్లయితే వారిలోఒకరికి మాత్రమే డబ్బులు కట్ చేయాలి.విధి విధానాలు లేకుండానే ఉద్యోగుల కాన్సెంట్ లేకుండానే కట్ చేయరాదు.ఉద్యోగులకు ఆప్షన్ కూడా ఇవ్వాల్సింది. ఇవన్నీ లేకుండానే ఏకంగా శాలరీలో డబ్బులు కట్ చేయడం సరైన విధానం కాదు అని తెలిపారు

# కుషాయిగూడ డిపోలో హోరెత్తిన 'డిమాండ్స్ డే'

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## డబ్ల్యూ ఎఫ్ డిమాండ్

**మల్కాజ్‌గిరి, నీలగిరి వార్త**

కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో కార్మికులు పెద్ద ఎత్తున 'డిమాండ్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిపో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి, తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిపో ప్రాంగణంలో పెద్ద పెట్టున నినాదాలు చేశారు.?ఈ సందర్భంగా ఎస్.డబ్ల్యూ.ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. జూన్ 2వ తేదీన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అధికారికంగా 'అపాయింట్‌మెంట్ డే' ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సుదీర్ఘకాల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని, విలీన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి ఉద్యోగులకు భరోసా కల్పించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్.డబ్ల్యూ.ఎఫ్ నాయకులు సుబ్రహ్మణ్యం, ఉపేందర్, సోమయ్య, ఎస్సీ ఎస్టీ సెల్ చైర్మన్ రాజా నాయక్, అలాగే టీఎంయూ నాయకులు మల్లికార్జున్, రాజేష్, శ్రీనివాస్‌లతో పాటు డిపోకు చెందిన కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మల్కాజ్గిరి జోనల్ ఆఫీస్‌లో హైడ్రామా.. అధికారుల 'ఆవాహన'కు మాజీ కార్పొరేటర్ హోమం, నిరసన!

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

మల్కాజ్గిరి జోనల్ ప్రజావాణి కార్యాలయం సోమవారం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు వేదికైంది. డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారంటూ మాజీ కార్పొరేటర్ శ్రవణ్ నేతృత్వంలో జోనల్ కార్యాలయం వద్ద భారీ నిరసన చేపట్టారు. ప్రజావాణికి వెళ్లిన శ్రవణ్‌కు అక్కడ అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో, ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. "అధికారులు రావడం కోసం హోమం చేసి మంత్రాలతో ఆవాహన చేయాలా?" అంటూ డిప్యూటీ కమిషనర్ సుల్తానాను నిలదీశారు. తన డిమాండ్లతో కూడిన లెటర్ ప్యాడ్‌ను జోనల్ కమిషనర్ కుర్చీకి అతికించి, అక్కడే బైఠాయించారు.ఆందోళన తీవ్రం కావడంతో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఇతర అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రవణ్ స్థానిక సమస్యలపై అధికారులను కడిగిపారేశారు.? మృగశిర కార్తె వస్తున్నా, వర్షాలు పడే అవకాశం ఉన్నా డీసెల్టింగ్ (పూడికతీత) పనులు ఎందుకు మొదలుపెట్టలేదు? ఆనంద్ బాగ్, సఫిల్గుడాలో కరెంట్ డిపార్ట్‌మెంట్ వారు రోడ్లు తవ్వేసి వెళ్తుంటే ఇంజనీరింగ్ విభాగం మొద్దునిద్ర పోతోందా?? ఉత్తమ్‌నగర్‌లో గుంతల రోడ్ల వల్ల రోజూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా? కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను వేధిస్తూ పార్కుల పనులను ఆలస్యం చేస్తున్నారు. కనీసం స్ట్రీట్ లైట్లు వేయలేని, సిబ్బందికి రూ. 8 వేల జీతం ఇవ్వలేని స్థితిలో కార్పొరేషన్ ఉందా? ఒకే ప్లాట్‌లో సగానికి పర్మిషన్ ఇచ్చి, మిగతా సగం యూఎల్‌సీ కింద ఉందంటూ దరఖాస్తుదారులను సతాయిస్తున్నారు. రాత్రికి రాత్రే శివపురి కాలనీ భూములు యూఎల్‌సీలోకి ఎలా మారాయి? దీనిపై విజిలెన్స్ విచారణ జరపాలి. నేరేడ్‌మెట్ కమాన్ వద్ద శివాజీ విగ్రహం పెట్టడానికి 100 ఫీట్ల రోడ్డు రూల్స్ మాట్లాడే అధికారులు.. దానికి



ఎదురుగా ఉన్న నిర్మాణానికి పర్మిషన్ ఎలా ఇచ్చారు?? సఫిల్గుడాలో కనీసం మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలి. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి. సఫిల్గుడా చెరువులో గుర్రపుడెక్కను త్వరగా తొలగించాలి. ఎండలు ముగుస్తున్నా సమ్మర్ క్యాంప్‌లలో స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్, కోచ్‌ల నియామకాలు ఎందుకు చేపట్టలేదు?సమస్యలపై నిర్దిష్టమైన హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని శ్రవణ్ భీష్మించుకోవడంతో అధికారులు దిగివచ్చారు. వారం రోజుల్లోగా అన్ని సమస్యలపై స్పష్టమైన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మురళి గౌడ్, మాధవ్ యాదవ్, సత్తిరెడ్డి శ్యామ్, వాణిశ్రీ, నందు యాదవ్, మల్లేష్, నరసింహ, జోగు వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీ లీకేజీ సమస్య పరిష్కారం కోసం ప్రజావాణి లో పిర్యాదు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి సాయి కాలనీ, కేశవ్ నగర్ ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ కొండాపూర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ ప్రజావాణిలో శేరిలింగంపల్లి డీజీఎం కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ మాట్లాడుతూ డ్రైనేజీ లీకేజీల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇదే సమస్యపై గతంలో కూడా పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.వినతిపత్రానికి స్పందించిన శేరిలింగంపల్లి డీ జీ ఎం సంబంధిత మేనేజర్‌ను వెంటనే ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించాలని ఆదేశించారు. సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భీమ్‌రాజ్, రవికుమార్, సాయిరామ్, అరుణ్, నరేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# స్మశాన వాటికకు కనీస వసతులు, కాలనీలకు సీసీ రోడ్లు కావాలి: ఆంజనేయులు సాగర్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

అంజయ్యనగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ స్మశాన వాటిక అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించడంతో పాటు, డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అంజయ్యనగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ శ్రీ లక్ష్మి కి వినతిపత్రం అందజేసి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.రాజీవ్ నగర్ స్మశాన వాటిక ప్రస్తుతం దయనీయ స్థితిలో ఉందని, అక్కడ చెత్త పేరుకుపోవడం, పొదలు మరియు చెట్లు విపరీతంగా పెరగడం వల్ల ప్రజలు అంత్యక్రియలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా స్మశాన వాటికలో కనీస వసతులైన వీధి దీపాలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడం వల్ల రాజీవ్ నగర్, పరిసర ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అలాగే అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని బంజారా బస్తీ, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందికరంగా మారాయని తెలిపారు. ఈ రహదారులు ప్రధాన రహదారులతో అనుసంధానమై ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు, ఉద్యోగులు, వాహనదారులు ప్రయాణిస్తున్నారని చెప్పారు.వర్షాకాలంలో డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లపైకి నీరు చేరడం, ఇప్పటికే రోడ్లు అధ్వాన్నంగా ఉండటం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం



కలగకుండా వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను కోరారు.వినతిపై సానుకూలంగా స్పందించిన చీఫ్ ఇంజినీర్ శ్రీ లక్ష్మి సమస్యలను పరిశీలించి త్వరలోనే తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ సాగర్, వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కు మరో ఆరు రోజులు పెంపు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి జనగణన కార్యక్రమాన్ని ప్రభుత్వం మరో ఆరు రోజులు పొడిగించినట్లు తాళ్లపూడి తహసిల్దార్, జనగణన అధికారి లక్ష్మి లావణ్య పేర్కొన్నారు. ఇప్పటికే గృహాల సంఖ్య ఆధారంగా తాము గుర్తించిన ఎన్యుమరేటర్లు గణన పూర్తి చేసారని జరిగిన జనగణన లో తాళ్లపూడి మండలం లోని జనాభా గతం కంటే తక్కువగా నమోదు అయ్యిందని తెలిపారు. 2011 లో జనాభా సంఖ్య 52,785 కాగా, తాజాగా చేసిన సర్వే లో 48,424 గా నమోదు అయ్యింద న్నారు. జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతున్న నేపథ్యం లో ఊహకు అందని రీతి లో చాలా తేడా కనిపించిందని అన్నారు. కొన్ని చోట్ల ఆ ఇంట్లో కనబడ్డ జనాభా ను మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు, ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారం తెలపలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని చోట్ల రీ – చెక్ చేస్తారని ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.



# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తాళ్లపూడి శాఖ నెలవారి సమావేశం 40 మంది సభ్యులతో తాళ్లపూడి షిరిడి సాయిబాబా గుడి ఆవరణలో గల మానవతా ఆఫీస్ వద్ద తాళ్లపూడి శాఖ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో కొత్త మానవతా టీం గురించిన చర్చ , అలాగే గత నెలలో జరిగిన ఖర్చులు వివరాలు ,రాబోయే నెలలో జరగబోయే బ్లడ్ క్యాంప్ గురించిన చర్చ జరిగింది. అలాగే మానవతా జిల్లా డైరీలు మరియు బ్లడ్ క్యాంప్ ప్లాంప్లెట్లను వచ్చిన వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యక్షులు రీజనల్ చైర్మన్ చంద్రయ్య మాస్టారు.. చైర్మన్ జనార్దన్ రావు కోశాధికారి అప్పన హనుమంతరావు జాయింట్ సెక్రటరీ పెమ్మాడి దుర్గాప్రసాద్ విద్యా దాత దుగ్గిరాల సూర్యనారాయణ వల్లభని రాజు గారు మా జీ అధ్యక్షులు టి.ఎన్.బి.గుప్త సాయన సుబ్బారావు గారు.. చెరుకు ఆంజనేయులు మాస్టారు శాంతి ర్యాలీ కన్వీనర్ గడ్డం సాయిబాబా గ ఈసీ మెంబర్లు తలారి రామ్మోహన్ గారు తైలం పోసి బాబు కొత్త కృష్ణ వీర్రాజు అన్నదేవరపేట మానవత గ్రామ కన్వీనర్ గర్భాపు శేఖర్ మానవతా మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొడమంచిలి సుబ్బారావుకు 6000 రూపాయలు సంస్థ ఆర్థిక సహాయం చేయగా,కడలి ఏసుబాబు గారు వేగేశ్వపురం కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ 1000 రూపాయలు, మానవత తాళ్ళపూడి అభివృద్ధి కమిటీ కన్వీనర్ అంకెం సురేష్ 500 రూపాయలు వైద్యం కొరకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.





# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని.

## వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను.

## ముగ్గురు పోలీస్ అధికారులకు ఉత్తమ సేవ పతకానికి ఎంపిక చేయగా, 19 మంది పోలీస్ అధికారులను సేవా పతకానికి ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులు ఎం.డి. షర్ఫుద్దీన్, ఏఆర్ఎస్ఐ, సీఏఆర్, వరంగల్ పి. వెంకట్ రెడ్డి, ఏఎస్ఐ 2046, సీఎస్‌బీ, వరంగల్ పి. మల్లా రెడ్డి, ఏఆర్ఎస్ఐ, వరంగల్‌వరంగల్ కమిషనరేట్ పరిధిలో సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులు బి. రాజా గోపాల్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పర్వతగిరి పోలీస్ స్టేషన్, వరంగల్‌కె. సుజాత, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, వరంగల్‌ఎ. రాఘవేందర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, క్రైమ్స్, వరంగల్‌వి. క్రాంతి కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పరకాల పోలీస్ స్టేషన్, వరంగల్‌పి. స్పార్జన్ రాజ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, సీఏఆర్, వరంగల్‌పి. శ్రీనివాస్ రాజు, ఎస్ఐ ఆఫ్ పోలీస్, సీసీఎస్, వరంగల్‌అబ్దుల్ కరీం, ఏఆర్ఎస్ఐ, సీఏఆర్, వరంగల్‌కె. నరసింహా రెడ్డి, ఏఎస్ఐ, సైబర్ క్రైమ్స్, వరంగల్‌ఎస్. శ్రీనివాస్ రావు, ఏఆర్‌హెచ్‌సీ 2225, సీఏఆర్, వరంగల్‌కె. మల్లికార్జున్, ఏఆర్‌హెచ్‌సీ 1890 సీఏఆర్, వరంగల్‌ఎం.డి. ఉస్మాన్, హెచ్‌సీ 1019, సీఎస్‌బీ, వరంగల్‌ఈ. శ్రీనివాస్, ఏఆర్‌హెచ్‌సీ 280, సీఏఆర్, వరంగల్‌కె. నరసింహా రావు, హెచ్‌సీ 2452, వరంగల్‌ఆర్. రవీందర్, హెచ్‌సీ 1035, సీటీసీ, వరంగల్‌కె. మనోహర్, హెచ్‌సీ 1448, సీసీఎస్, వరంగల్‌ఎ. తిరుపతి రావు, ఏఆర్‌హెచ్‌సీ 335, సీఏఆర్, వరంగల్‌ఎం. బిక్షపతి, పీసీ 1264, సీపీటీసీ, మడికొండ, వరంగల్‌ఎ. యాకయ్య, పీసీ 2365, సీసీఆర్‌బీ,వరంగల్‌ఎన్. జనార్ధన్, పీసీ 302, సీటీసీ, వరంగల్ లు ఉత్తమ సేవా పథకాలు అందిన వారిలో ఉన్నారు.

# డ్రైనేజీ సమస్యకు సొంత నిధులతో మోక్షం: జనసేన నేత సుంకర సత్తిబాబు దాతృత్వం

కొవ్వూరు నీలగిరి వద్ద ప్రతినిధి

కొవ్వూరు – కొవ్వూరు మండలం కాపవరం గ్రామం బెస్తా వారి వీధిలో ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. స్థానిక ప్రజల ఇబ్బందులను గమనించిన జనసేన పార్టీ కొవ్వూరు మండలం అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ సుంకర సత్తిబాబు తన సొంత నిధులతో కచ్చా డ్రైనేజీ పనులను చేపట్టారు.గత కొన్నేళ్లుగా డ్రైనేజీ నీరు రోడ్డుపైకి ప్రవహిస్తూ, నడవడానికి వీల్లేకుండా పోతోందని, దోమలు, ఈగల వల్ల రోగాల బారిన పడుతున్నామని స్థానికులు సత్తిబాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పంచాయతీలో నిధుల కొరత ఉండటంతో, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన తక్షణమే స్పందించారు. తన సొంత ఖర్చులతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సుంకర సత్తిబాబు మాట్లాడుతూ:"గ్రామ ప్రజలు పడుతున్న నరకయాతనను చూసి చలించిపోయాను. పంచాయతీలో ప్రస్తుతం నిధులు లేనందున, ప్రజల ఇబ్బందులను తాత్కాలికంగా తొలగించేందుకు నా సొంత నిధులతో ఈ పనులు చేయిస్తున్నాను. భవిష్యత్తులో పంచాయతీకి నిధులు మంజూరైనప్పుడు ఈ ఖర్చులను సర్దుబాటు చేస్తామని అధికారులు తెలిపారు." అని ఆయన పేర్కొన్నారు.తమ సమస్యను గుర్తించి, సొంత డబ్బుతో డ్రైనేజీ పనులు చేయించిన జనసేన నేత సుంకర సత్తిబాబుకు బెస్తా వారి వీధి ప్రజలు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కొవ్వూరు మండలం ఆరికి రేవుల కుమారదేవం గ్రామాలలో సోమవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం వారి సమస్యలను అవసరాలను అడిగి తెలుసుకున్నారు ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడి పనులు నిర్వహణ వేతనాలు చెల్లింపు పని స్థలాల్లో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు కూలీల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వివరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన అందరికీ ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ ఎంపీపీ కాకర్ల నారాయుడు ఆరికి రేవుల సొసైటీ అధ్యక్షులు చావా శ్రీనివాస్ టిడిపి కొవ్వూరు మండల వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వీర వెంకట్రావు శ్ వట్టికూటి వెంకటేశ్వరరావు గౌరిజాల సురేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఇంధనం గ్యాస్ నిత్యవసర ధరలు తగ్గించాలి

కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు 10 వామపక్ష పార్టీల పిలుపుమేరకు కొవ్వూరు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు కూరగాయల ధరలు తగ్గించాలని, కృష్ణ గోదావరి దేశంలో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ చమరు లో 50% వాటా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇవ్వాలని ఇంటింటికి ప్రచార ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా సోమవారం కొవ్వూరు వరద గోపాల స్వామి కాలనీ (యానాది కాలనీ) లో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఈమని మల్లిక మాట్లాడుతూ తక్షణం సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకులు కూరగాయల ధరలు తగ్గించాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, పై సుంకాలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కృష్ణ గోదావరి బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న చమురు గ్యాస్ లో 50% వాటా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భగవాన్, నాగమణి, గణేష్, యశోద తదితరులు పాల్గొన్నారు.




# మురుగు, తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలతో ప్రజల అవస్థలు





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అస్తవ్యస్తంగా మారింది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో పాలనను చక్కదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించి రెండు నెలలు గడుస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. ఒకే అధికారికి రెండు నుంచి మూడు పంచాయతీల అదనపు బాధ్యతలు అప్పగించడంతో గ్రామాలపై పర్యవేక్షణ పూర్తిగా లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలో కాస్త హడావుడి చేసిన అధికారులు, ఆ తర్వాత గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా పల్లెల్లో మౌలిక వసతుల సమస్యలు రోజురోజుకూ జటిలమవుతున్నాయి.చచచ మురుగు నీటితో నరకయాతన.. ప్రమాదంలో ప్రజా ఆరోగ్యంమండలంలోని తాడిపూడి గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది. ఇక్కడి ప్రసిద్ధ సుబ్రమణ్య స్వామి గుడి ప్రాంగణంలో మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో, ఆ నీరంతా రోడ్లపైకి చేరుతోంది. దీంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఎక్కువై భక్తులు, స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కొందరి ఇళ్లలోని వాడుక నీరు నేరుగా రోడ్లపైకి వస్తోందని, దీనివల్ల డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గుడికి వెళ్లి మనస్ఫూర్తిగా దేవుడిని దర్శించుకునే పరిస్థితి కూడా లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు.చచచ అంధకారంలో గ్రామదేవత ఆలయం.. విషసర్పాల భయంతాడిపూడి గ్రామంలో వేంచేసిన ముత్యాలమ్మ తల్లి గుడి ప్రాంగణంలో వీధి దీపాలు వెలగకపోవడంతో ఆ ప్రాంతం ఘోర అంధకారంలో మునిగిపోయింది. తెల్లవారుజామున అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే మహిళలు, భక్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఒకపక్క వర్షాలు కురుస్తుండటం, ఇంకోవైపు ఉక్కపోత కారణంగా గుడి పరిసరాల్లో విషసర్పాల సంచారం అధికంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. చీకట్లో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భక్తులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని తిరుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుడి ప్రాంగణంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.౧ చచచ తాగునీరు, పారిశుద్ధ్య సమస్యల జాతరతాళ్లపూడి మండలంలోని అనేక గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు వెలగకపోవడం, డ్రైనేజీ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతినడం వంటి సమస్యలు ప్రజల దైనందిన జీవితాన్ని నరకంగా మారుస్తున్నాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్థులు వాపోతున్నారు.చచచ లోపించిన పర్యవేక్షణ.. విధుల్లో ఒత్తిడే కారణమా?ప్రభుత్వం పంచాయతీల బాధ్యతలను ఎంపీడీవోలు, తహసీల్దార్లు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏఈలు, ఎంఈఓలు, ఏవోలకు అప్పగించింది. అయితే, వీరంతా తమ సొంత శాఖల పనుల ఒత్తిడి కారణంగా పంచాయతీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించలేకపోతున్నారని

తెలుస్తోంది.ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు మందగించడమే కాకుండా, ప్రజా సమస్యలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ప్రత్యేక అధికారులు కేవలం 'పేరుకే' పరిమితమయ్యారని, క్షేత్రస్థాయి పరిశీలన కరువైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించేలా చర్యలు తీసుకోవాలని, పల్లెల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కృష్టమ్మ చెరువు మట్టి పదిలం ఆగిపోయిన తవ్వకాలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి అధికారపార్టీ చాటున వేలాది రూపాయల అక్రమార్జన కోసం చేపట్టిన కృష్టమ్మ చెరువు లో మట్టి తవ్వకం, అక్రమ రవాణా తప్పును కప్పి వేయటానికి కొత్తకోణం ఆవిష్కృతం జరుగుతోంది. మట్టి అక్రమ రవాణా లో తప్పులు కప్పి పుచ్చుకోవటానికి కొంత మంది టీడీపీ నాయకులు వేదిక సిద్ధం చేస్తున్న వైనం వెలుగు చూసింది. తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామం లోని కృష్ణమ్మ చెరువు లోతు చేస్తున్నామంటూ ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్డగోలుగా తవ్వకం సాగించి అక్రమ రవాణా చేస్తున్న మట్టి మాఫియా కథనాలు ఇటీవల వచ్చిన మీడియా లో వచ్చిన నేపథ్యం లో ఎవరికీ తెలియకుండా జరుగుతున్న మట్టి తవ్వకాలు గురించి అటు అధికారులు, ఇటు నాయకులు ముక్కున వేలేసుకుని ఆశ్చర్యనికి లోనైన పరిస్థితి ఏర్పడింది. జరిగిన ఘటనలో ఎమ్మెల్యే ముప్పిడి ఆగ్రహించటం తో మట్టి తవ్వకాలను ఆపివేశారు. జరిగిన సంఘటనలో నిజానిజాలు మాటేలావున్నా పార్టీ కి చెడ్డపేరు రాకూడదని కొంత మంది భిన్నంగా చేసిన ఆలోచన మేరకు పి.జి.ఆర్.ఎస్. లో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు రైతులకు అవసరమైన చెరువుగా చూపుతూ, తవ్వకాలు కొనసాగించేందుకు కొత్త పథకానికి తెర తీస్తున్నారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపట్టేముందే రైతుల అవసరాన్ని జిల్లా అధికారుల దృష్టికో స్తానిక ఎమ్మెల్యే దృష్టికో తీసుకు వెళితే పరిష్కారం లభించేదికదా, తప్పులు జరిగాక ఇవేమీ చర్యలు అని అధికారపార్టీ వారే అభిప్రాయ పడుతున్నారు. ఎమ్మెల్యే ఆగ్రహం తో ఆదివారం ఉదయం నుండి మట్టి రవాణా ఆగిపోగా, ఏ ఒక్క శాఖ అక్రమ తవ్వకాలపై విచారణ జరపక పోవటం విశేషం. ఈ నేపథ్యం లోనే పి.జి.ఆర్.ఎస్ లో విన్నవించటం పై పలు విమర్శలు వస్తున్నాయి. అధికారులను కూడా పక్క దోవ పట్టించేందుకు అవకాశం గా మారనుందని, జరిగిన సంఘటన పై పూర్తి విచారణ జరగకుండా కొత్త అనుమతులు ఇస్తే పార్టీ కి మరింత చెడ్డపేరు వస్తుందన్న ఆందోళన వ్యక్త మవుతుంది

# జనాభాగణనసమీక్ష:పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో ఆదేశం

కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు రాబోయే జనాభా గణన (సెన్సస్) కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. ఆనందరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కొవ్వూరు రూరల్ మండల, అర్బన్ పరిధిలోని సెన్సస్ సమీక్ష, శిక్షణ తరగతుల సమావేశాలు స్థానిక ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో జరిగాయి. ఈ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు జనాభా గణన అత్యంత కీలకమైన పునాది వంటిదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఈ గణాంకాలే ప్రాధాన్యత వహిస్తాయని, అందుకే ప్రతి ఇంటి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా కచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, అవసరమైన పూర్తి సమాచారాన్ని సేకరించాలన్నారు.లిపట్టణ పరిధిలో ఎన్యుమరేటర్లతో సమీక్ష:లిఅనంతరం కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆర్డీవో కె. ఆనందరావు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ పాల్గొన్నారు. గృహాల గుర్తింపు, డేటా సేకరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. విధుల నిర్వహణలో తలెత్తే సందేహాలను ఈ సందర్భంగా



నివృత్తి చేశారు.ఈ సమన్వయ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారి, కొవ్వూరు తహసీల్దార్, ఎం దుర్గాప్రసాద్ మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ), డిప్యూటీ ఎంపీడీవోతో పాటు వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# చెడిపోయి ఆగిన బస్ తప్ప...

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండల కేంద్రమైన తాళ్లపూడి లో పంచాయతీ కార్యాలయం ఎదుటగల బస్టాండ్ లో ఆగిపోయిన బస్ గత మూడు రోజులుగా దర్శనమిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ బస్టాండ్ లో కి ఇటీవలే బస్ లు వచ్చి ఆగి వెళ్లటం ప్రారంభించాయి. వీటి పర్యవేక్షణకు ఓ ఆర్టీసీ సిబ్బంది ని కూడా ఏర్పాటు చేశారు. బస్టాండ్ లో పంచాయతీ సహకారం తో లైట్ కూడా వేశారు. ప్రజలకు బస్ లు వచ్చి అగుతున్నాయి అని పూర్తిగా అర్థమయ్యేలోపే మళ్ళీ బస్ రాకపోకలు ఆగిపోయాయి. బస్ రాకపోకలేమో కానీ చెడిపోయి ఆగిపోయిన బస్ మాత్రం ఈ బస్టాండ్ లో దర్శనమిస్తూనే ఉంది.



## పోతంగల్ మంజీరా నదిలో ఆకస్మికంగా మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం.

**కోటగిరి, జూన్ 1, నీలగిరి వార్త ప్రతినిధి.**

పోతంగల్ మండల కేంద్రంలో నిన్నటి రోజున మంజీరా నదిలో అకస్మాత్తుగా నీటిలో మునిగి చనిపోయిన నిరుపేద కుటుంబానికి, చెందిన, కుర్మ గంగుండ, కుటుంబ సభ్యులకు బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ . స్థానిక బీజేపీ నాయకులు ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో పోతంగల్ మండల బీజేపీ అధ్యక్షులు కల్లూరి హనుమాన్లు, మండల సీనియర్ నాయకులు పబ్బ శేఖర్, ఆలపాటి హరికృష్ణ, పత్తి సతీష్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## జనసేన సభను విజయవంతం చేయండి..

### జనసేన నేత కాస రాజు పిలుపు...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి ( సతీష్)**



ఈనెల రెండవ తేదీన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరగనున్న తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ నీ విజయవంతం చేయవలసిందిగా జనసేన పార్టీ కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ అభిమానులకు కరీంనగర్ జనసేన పార్టీ నాయకులు కాసరాజు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కాస రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన సాధక్ సమ్మేళనం కార్యక్రమాన్ని జూన్ రెండవ తేదీన హైదరాబాదులో నిర్వహించబోతున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులకి దిశా నిర్దేశం చేసి పార్టీని మరింత బలోపేతం చేసి తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని పటిష్టంగా చేయడానికి సూచనలు చేయనున్నట్లు తెలిపారు తెలంగాణలో ఉన్నటువంటి సమస్యలని ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలని ఎండగడుతూ ప్రజలకి అండదండలుగా నిలవాలని వీటిపై నాయకులకు దిశా నిర్దేశం చేయనున్నారు ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు

## భారత సైన్యంలో ఉద్యోగం లో చేరిన నాంపల్లి కి చెందిన బొజ్జ శివకి సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నాంపల్లి 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలో నాంపల్లి గ్రామానికి చెందిన బొజ్జ శివ భారత సైన్యం లో ఉద్యోగం సాధించిన సందర్భంగా, నాంపల్లి 5వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ మరియు గ్రామస్తులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.దేశ సేవకు అంకితమవుతూ భారత సైన్యంలో చేరిన బొజ్జ శివకి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు. ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి కుటుంబానికి, గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు ఇచట గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు






# బీడీ కార్మికులందరికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 4 వేల రూ, పింఛన్ ఇవ్వాలంటూ కోటగిరి ఎంపీడీవో కార్యాలయం ముందు బీడీ కార్మికుల ధర్నా

**కోటగిరి, జూన్ 1, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో నీ దేశభీడి, చారి బీడీ, కార్మికులందరూ కలిసి సోమవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్రలోని మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తానంటూ రాష్ట్రంలోని బీడీ కార్మికులను కూటికి లేకుండా చేస్తున్న రేవంత్ రెడ్డి. బి.మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు. సోమవారం నాడు నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ముందు బీడీలు చేసే కార్మికులందరికీ చేయూత పథకం ద్వారా 4వేల రూ:ల పింఛన్ ఇవ్వాలంటూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మహిళా బీడీ కార్మికులతో ధర్నా చేసి, ఎంపీడీవో గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రంతో పాటు బీడీ కార్మికుల వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు బి.మల్లేష్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాకు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన 100 రోజులలో నే పింఛన్లు రానటువంటి బీడీ కార్మికులందరికీ కట్ ఆఫ్ డేటును తొలగించి 4వేల రూపాయలు ఇస్తానని 2016 రూపాయలు వస్తున్నటువంటి వారికి కూడా 4000 రూపాయల కాడికి పెంచి ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఆ హామీని అమలు చేయక బీడీ కార్మికులకు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు రాష్ట్రంలో బీడీ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు నెలలో 10, 12 రోజులకు సరిపడ కాకుండా సగం పని మాత్రమే యజమానులు పని కల్పించడంతో కూటికి లేక బీడీ కార్మికులు గోస పడుతుంటే, మన రాష్ట్ర ముఖ్యమంత్రి




రాష్ట్రంలోని మహిళలందరినీ కోటీశ్వరులను చేస్తానంటున్నారని, ఇలాంటి మాటలతో మధ్య పెట్టకుండా వెంటనే బీడీ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం చేయూత పథకం ద్వారా 4000 రూపాయల పెన్షన్ వెంటనే ఇవ్వాలని లేనట్లయితే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బీడీ కార్మిక నాయకులు కళావతి,లక్ష్మి, గంగామణి, సావిత్రి,, వడ్డే లలిత, సుజాత, సునీత, సునంద, తదితర బీడీ కంపెనీ కార్మికులు అధిక సంఖ్యలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# జనగణన ఇంటి సర్వే గడువును మరో 15 రోజులు పొడిగించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

, జూన్ 01: దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనగణన ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే (హౌస్ లిస్టింగ్) గడువును మరో 15 రోజులు పొడిగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రధానమంత్రికి ఓ లేఖ వ్రాశారు. రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో వేసవి సెలవులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యా అవసరాల కారణంగా లక్షలాది కుటుంబాలు తమ నివాస గృహాలకు దూరంగా ఉండటంతో ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో జరగలేదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తాజాగా వెలువడిన అధికారిక సమాచారం ప్రకారం తెలంగాణలోనే సుమారు 20 లక్షల ఇండ్లలో సర్వే ఇంకా పెండింగ్లో ఉన్నట్లు వెల్లడైందన్నారు. రాష్ట్ర జనాభా 4 కోట్లకు పైగా చేరే అవకాశమున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం అత్యంత కీలకమని గుజ్జ సత్యం అన్నారు. జనగణన అధారంగానే సంక్షేమ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపు, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేకించి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, వలస కార్మికులు, అద్దె ఇళ్లలో నివసించే కుటుంబాలు మరియు విద్యార్థుల వివరాలు నమోదు కాకుండా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే గడువు ముగిసే సమయానికి ప్రజలు తమ స్వగ్రామాలు, నివాస ప్రాంతాలకు పూర్తిగా చేరుకోకపోవడంతో అనేక కుటుంబాలు జనగణనకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. జనగణనలో ఒక్క కుటుంబం కూడా మినహాయింపుకు గురికాకుండా సమగ్ర సమాచారం సేకరించాలంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రస్తుత గడువును కనీసం మరో



15 రోజులు పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సర్వేపూర్తి కాని ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మిగిలిన కుటుంబాల వివరాలను నమోదు చేయాలని సూచించారు. సమగ్ర జనగణన ద్వారానే దేశంలోని అన్ని సామాజిక వర్గాల నిజమైన జనాభా, అర్థిక సామాజిక పరిస్థితులు వెలుగులోకి వస్తాయని, తద్వారా అభివృద్ధి ఫలాలలు ప్రతి వర్గానికి సమానంగా చేరే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వట్టిమల్ల గొల్లపల్లి ఉపసర్పంచ్ బండ గణేష్‌తో పాటు 30 మంది కాంగ్రెస్ తీర్థం పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆది రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతమవుతోంది. నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు, ప్రజా రంజక పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బండ గణేష్ నాయకులు నూనె నగేష్ బండ నవీన్ లతో పాటు సుమారు 30 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేములవాడలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని, పార్టీ నమ్ముకుని వచ్చిన





ప్రతి కార్యకర్తకు నాయకుడికి సముచిత స్థానం మరియు పూర్తి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన వారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలని, జై కాంగ్రెస్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ భారీ చేరికల కార్యక్రమంలో కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానుక సత్యం, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫిరోజ్ షేక్ పాషా నాలుక సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కచ్చకాయల బాలరాజు మల్యాల మనోజ్ నీరటి సురేష్ లతో పాటు పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం ద్వారా అధిక స్థానాల్లో గెలవాలి సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 1:**

గతంలో ఖమ్మం నగరంలో సమర్థవంతమైన పాలన అందించిన ఘనత సిపిఎం పార్టీకి వుంది అని, ప్రజలకు మరింత చేరువగా వుండటం ద్వారా వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో పార్టీ గెలవడానికి చాలా అవకాశాలు ఉన్నాయి అని సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు తెలిపారు. సోమవారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ జిల్లా కమిటీ సభ్యులు భుక్యా శ్రీనువాసురావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో నుంచి బివి రాఘవులు హాజరు అయి క్యాడర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఛైర్మన్ గా చిర్రావూరి లక్ష్మి నర్సయ్య, ఆతర్వాత కాలంలో మరోసారి మున్సిపల్ ఛైర్మన్ గా సమీనా అఫ్రోజ్ చిత్తశుద్ధితో నిజాయితీగా, అత్యంత సమర్థవంతంగా పరిపాలన చేశారు అని తెలిపారు. భవిష్యత్ ఖమ్మం నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆనాడే త్రాగు నీరు సౌకర్యం, విశాలంగా రహదారులు, తదితర మౌలిక సదుపాయాలు ఆ కాలంలోనే ప్రజల అవసరాలకు తగ్గట్టుగా కల్పించారు అని తెలిపారు. ఈరోజు ఖమ్మం నగరంలో ఏ సమస్యలు వచ్చినా ప్రజల వైపు నిలబడి నిత్యం ఆందోళనలు చేయడం ద్వారా మరింతగా ప్రజలకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి సిపిఎం పార్టీ ఒక కారణం అని తెలిపారు. ప్రజలతో మరింతా మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం రాబోయే ఎన్నికల్లో ద్వారా అధిక స్థానాల్లో కార్పొరేటర్లు గెలవడానికి తగిన ప్రణాళిక చేసుకోవాలి అని సూచించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి దేశ సంపద అంతా అదానీ, అంబానీ లకు ధారాదత్తం చేసే పనిలో మోడీ బిజీగా ఉన్నారు అని విమర్శించారు. రోజూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం వల్ల ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాలు పడుతున్నాయి అని ఆరోపించారు. రాబోయే కాలంలో మోడీ వ్యతిరేకంగా ప్రజా ఆందోళనలు




విస్తృతంగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, నాయకులు బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, హీూ జబ్బర్, ఎస్ నవీన్ రెడ్డి, ౹ాఖ మీరా సాహిబ్, పి రమ్య, బోడపట్ల సుదర్శన్, ౹ాఖ నాగులు మీరా, ఉపేంద్రర్, మాజీ కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 1:**

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటి రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూ లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గోవిందాద్రి సేవాదళ్ ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం విజయవంతం.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ గోవిందాద్రి సేవాదళ్ ఆధ్వర్యంలో, దేవాలయ అర్చకుల పర్యవేక్షణలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో, శ్రీ గోవిందరాజస్వామి దేవస్థాన ప్రాంగణం నుండి గిరిప్రదక్షిణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఉపన్యాసకులు శ్రీమాన్ రాధా మనోహర్ దాస్ స్వామి వారు విచ్చేసి భక్తులను ఆశీర్వదిస్తూ గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గోవిందాద్రి సేవాదళ్ అధ్యక్షులు యాట ప్రతాప్ , గౌరవ అధ్యక్షులు 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చింతకుల అనిల్, సునీల్ పాల్గొన్నారు. అలాగే సేవాదళ్ ముఖ్య సలహాదారులు జారతి రమేష్ , సలహాదారులు చింతకుంట సునీల్ , జారతి శ్రీనివాస్ , భాషాపాక సదానందం , ఇతర గౌరవ సలహాదారులు, సేవాదళ్ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం ద్వారా భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందుతూ ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. స్వామివారి సేవలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శ్రీ గోవిందాద్రి సేవాదళ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నారాయణగిరి లో ఖబ్రస్తాన్ ప్రహరీ నిర్మాణం కోసం ఎమ్మెల్యే కడియం కృషి.

## నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ

## ఎమ్మెల్యే ని కలిసిన నారాయణగిరి గ్రామ మైనారిటీ సంఘం నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నారాయణగిరి గ్రామంలో ఉన్న ముస్లింల ఖబ్రస్తాన్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి , వాటర్ సౌకర్యం కోసం బోర్ వేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. సోమవారం నారాయణగిరి గ్రామ మైనారిటీ సంఘం సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖబ్రస్తాన్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి, బోర్ వేయడానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. దీనితో హర్షం వ్యక్తం చేస్తూ మైనారిటీల సంఘం సభ్యులు ఎమ్మెల్యే కడియం కు, వల్లపురెడ్డి రామ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు దుస్స రాజయ్య, వార్డు మెంబర్ గంటే కృష్ణ, మైనారిటీ సంఘం నాయకులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా హామీలు నెరవేర్చాలి.

**30 నెలలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చగా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకాల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం రోజున కరీమాబాదులోని ఎస్కే గౌడ్ కళాభవన్లో కన్వీనర్ మరుపల రవి అధ్యక్షత వహించి మాట్లాడినారు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించిన ఉద్యమకారులకు నేటి రాష్ట్ర ప్రభుత్వం మభ్యపెట్టి ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన వారికి 250 గజముల ఇంటి స్థలం ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలిపి నేటికీ ఇచ్చిన హామీల విషయం ఉసేత్తడం లేదన్నారు ఇప్పటివరకు అసలైన ఉద్యమకారులను గుర్తించలేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కన్వీనర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న కిలా వరంగల్ లోని అమరవీరుల స్థూపం వద్ద పూలదండ వేసి నివాళులు అర్పించాలని అలాగే తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండ వేయాలని కుష్ మహల్ వద్ద జరుగు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వాలని అర్హులైన ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున విస్మరించినందున అసలైన ఉద్యమకారులందరికి శాలువలతో సన్మానించాలని సమావేశం తీర్మానించనైనది ఈ సమావేశంలో ఉద్యమకారులు దిండిగాల సోమేశ్వర్, మేకల ఎల్లయ్య, కెంచ ఆనంద్, ఆవునూరి లక్ష్మి, ముసిని పెల్లి జమున,కొడిపాక రమాదేవి, పల్లకొండ యాక లక్ష్మి, గంధం రమ, గుడికండోజు అనిత, సాతరాసి సరోజన, వనం కుమార్, పేర్న రవి,లక్కాకుల రాజన్న, భౌరిశెట్టి సదానందం, మాడిశెట్టి రాజ్ కుమార్,సోమ మధుకర్,కళ్యాణపు వెంకటేశ్వర్లు,నరిగె సదానందం, అనుమాండ్ల శ్రీధర్, గడ్డం రమేష్, గోగి కారి కిషోర్,సురేందర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం నడికూడా మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి,నూతన గోదాములు,పరకాల ఇందిరా మహిళా డైరీ కి సంబంధించి బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ భవనాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# జేఈఈ అడ్వాన్స్‌డ్--2026లో ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించిన వివేక్.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**సరస్వతి పుత్రుడు వివెక్**

**ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో మరోసారి జిల్లాకు కీర్తి తెచ్చిన ప్రతిభావంతుడు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన గాజుల వివేక్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జేఈఈ అడ్వాన్సుడ్ -- 2026 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించాడు. ఓబీసీ కేటగిరీలో 136వ ర్యాంక్ దక్కించుకొని జిల్లా ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు. ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే ఈ అత్యంత పోటీ పరీక్షలో వివేక్ సాధించిన ర్యాంక్‌తో ప్రముఖ ఐఐటీల్లో సీటు పొందే అవకాశాలు మెరుగయ్యాయి. ఇప్పటికే జెఈఈ మేయిన్-2026లో 99.84 పర్సంటైల్ సాధించి తన ప్రతిభను చాటుకున్న వివేక్ తాజాగా అడ్వాన్స్‌డ్‌లోనూ రాణించి మరోసారి తన సత్తా నిరూపించాడు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన గాజుల వివేక్ తల్లిదండ్రులు గాజుల శ్రీనివాస్ లావణ్య, కుటుంబ ఆర్థిక పరిస్థితులు పరిమితంగా ఉన్నప్పటికీ విద్యనే లక్ష్యంగా చేసుకొని కష్టపడి చదివిన వివేక్ విజయగాథ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తండ్రి శ్రీనివాస్ సిరిసిల్లలో డిప్లొమా విద్య పూర్తి చేసి అనంతరం హైదరాబాదులో బీటెక్ అభ్యసించి భారతీయ రైల్వే శాఖలో ఉద్యోగం సంపాదించారు. గత రెండు దశాబ్దాలుగా రైల్వే ఎలక్ట్రిషన్ విభాగంలో సీనియర్ సెక్షన్ ఇంజనీయర్ గాసేవలందిస్తూ ప్రస్తుత హైదరాబాద్లో విజిలెన్స్ విభాగంలో చీఫ్ విజిలెన్స్ ఇన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు, తల్లి లావణ్య గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నారు, తల్లిదండ్రులు ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన మార్గదర్శకత్వం వివేక్ విద్యాభ్యాసం హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యాసంస్థల్లో సాగింది. పదో తరగతిలో సీబీఎస్ఈ విధానంలో 97.5 శాతం మార్కులు, ఇంటర్మీడియట్‌లో 99 శాతం మార్కులు సాధించి విద్యా ప్రస్థానంలో వరుస విజయాలను నమోదు చేశాడు. రాష్ట్ర స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఈఏపీసెట్‌లో 138వ ర్యాంక్ సాధించడం ద్వారా తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ పరీక్షకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొద్ది మందికే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అవకాశం లభిస్తుంది. అలాంటి కఠిన పోటీ మధ్య వివేక్ ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించడం విశేషమని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా గాజుల వివేక్ మాట్లాడుతూ, నిరంతర కృషి, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన చదువే విజయానికి కారణం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో దోహదపడింది. భవిష్యత్తులో అత్యుత్తమ సాంకేతిక నిపుణుడిగా దేశానికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం అని తెలిపారు. వివేక్ విజయంపై జిల్లా ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపి జిల్లా



నుంచి జాతీయ స్థాయిలో మరో విద్యార్థి ప్రతిభ చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

# బీసీ గురుకులాల నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు చెల్లించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**ఏజెన్సీ విధానం రద్దు చేయాలి**

**కలెక్టరేట్ ఎదుట ధర్నా ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**కలెక్టరేట్ ఎదుట నాన్ టీచింగ్ సిబ్బంది ధర్నా**

**ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ముందు బీసీ గురుకులాల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వాచ్‌మెన్, స్వీపర్లు, శానిటరీ కార్మికులను యథావిధిగా కొనసాగించాలని, ఏజెన్సీ విధానానికి అప్పగించే నిర్ణయాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

గత కొంతకాలంగా వేతనాల చెల్లింపుల్లో జాప్యం, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళనకారులు ఆరోపించారు. టెండర్ విధానం వల్ల కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని, నేరుగా వేతనాలు ఖాతాల్లో జమ చేయకుండా మధ్యవర్తుల ద్వారా చెల్లింపులు జరగడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లోకి




వెళ్లాయని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ధర్నా చేయాల్సి వచ్చిందని సంఘం నాయకులు తెలిపారు. తమ డిమాండ్లపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మీ ధర్నాలో నాటి చింగ్ స్టాఫ్ వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు జి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు మొండయ్య, ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్, సభ్యులు టి నిర్మల, పి బాబు, ఎండి సబేర, ఎస్ భారతి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన కృష్ణవేణి స్కూల్ విద్యార్థిని గజ్జెల మృదుల

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**గజ్జెల మృదుల ను ప్రతాప రామకృష్ణ అభినందించారు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మరోసారి తమ విద్యా ప్రతిభను చాటుకుంది. 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 586 మార్కులులి సాధించిన పాఠశాల విద్యార్థిని లిగజ్జెల మృదుల ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిఎఅందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ పాఠశాలల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ విద్యార్థినిని శాలువాతో సత్కరించి అభినందించారు. మృదుల సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని, ఆమె కృషి, పట్టుదలకు తగిన ఫలితం లభించిందని తెలిపారు విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థిని తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి సహకారం మరియు ప్రోత్సాహమే ఈ విజయానికి బలమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పాల్గొనారు







# సురక్షితమైన వాతావరణం అందరి బాధ్యత - జిఎం ఎన్. రాధాకృష్ణ..

**భద్రతా అవగాహన వారోత్సవాలు ప్రారంభించిన జిఎం రాధాకృష్ణ..**

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని కేకే ఉపరితల గని పై సోమవారం ప్రత్యేక భద్రతా అవగాహన వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నుండి శనివారం వరకు ఆరు రోజుల పాటు జరగనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ కేకే ఓసీపీ ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓ.బీ ఆఫ్‌లోడింగ్ కార్మికులను ఉద్దేశించి భద్రత పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సంస్థ నిర్దేశించిన భద్రతా నిబంధనలను, రక్షణ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పని ప్రదేశంలో నిరంతరం అప్రమత్తంగా ఉండడం, వ్యక్తిగత రక్షణ పరికరాలను సంపూర్ణంగా వినియోగించడం, భారీ యంత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చు అని సూచించారు. భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన వైఖరిని కలిగి ఉండాలని, సింగరేణిలో సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి రాంబాబు, మేనేజర్ రామరాజు, ఇంచార్జి ఏరియా రక్షణ అధికారులు వెంకట్ రెడ్డి, పైడయ్య, ఎక్స్‌ప్రెస్‌వే జీ.ఎం దినేష్ చౌదరి, సింగరేణి అధికారులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ చెక్కపల్లి గ్రామంలో జక్కుల అనిత మహేష్ నూతన ఇందిరమ్మ ఇల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలలో భాగంగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడ్డిక లక్ష్మి. శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ అనిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎడపల్లి నాగరాజు వార్డు మెంబర్లు తల్లారి సురేష్ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పర్యావరణ ఉత్సవాలుమొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, ఎస్పీవాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు, భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# శాత్రాజుపల్లి మహిళా మత్స్య సహకార సంఘానికి సర్టిఫికెట్ అందజేత

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటైన మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధికారి (ఇఖీూ) సౌజన్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే ఈ నూతన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే రాయితీలు, పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మత్స్య రంగంలో మహిళలు మరింత రాణించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం నూతన సంఘం అధ్యక్షురాలు రేగుల లతతో పాటు కమిటీ సభ్యులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# వేసవి సెలవుల ముగింపు నేపథ్యంలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### ఏర్పాట్లను దగ్గరుండి పర్యటించిన ఈ ఓ ఎల్. రమాదేవి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు ముగింపు దశకు చేరుకోవడంతో విద్యార్థులు తిరిగి పాఠశాలలు, హాస్టళ్లకు వెళ్లే ముందు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఉదయం నుంచే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య చండీహోమం, నిత్య కల్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చన, ఆకుల పూజ తదితర విశేష పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ ఈఓ ఎల్. రమాదేవి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం కోడె మొక్కుల క్యూలైన్ల వద్ద ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, ఇతర సౌకర్యాలపై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ, కోడెలకు దారాలతో అల్లిన దండలు వేయరాదని, కొబ్బరికాయలను ఎక్కడపడితే అక్కడ కొట్టకుండా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలంలోనే కొట్టాలని భక్తులకు సూచించారు. దీంతో ఇతర భక్తులకు ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రత కూడా కాపాడబడుతుందని తెలిపారు. అలాగే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తుల రద్దీ మధ్య ఆలయ అధికారులు సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేయడంతో భక్తులు స్వామివారిని ప్రశాంతంగా దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.






# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్  అర్బన్ మండలం చింతలటానా గ్రామానికి చెందిన మండల మాజీ వైస్ ఎంపీపీ  ఆర్సి రావు పెద్దమ్మ రేగులపాటి భాగ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.  వారి వెంట మాజీ జడ్పీటీసీ మ్యకల రవి సర్పంచ్ గొట్ల కుమార్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, ముత్త మహేష్, వెంకటరమణ, తిరుపతి, నాయిని రవి, సందీప్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, ఎర్రం రవి, కట్ట తిరుపతి, హరికృష్ణ తదితరులు ఉన్నారు.



# వ్యర్థాలు సమర్థవంతంగా నిర్వహించడంపై స్పష్టమైన అవగాహన కల్పించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### తడి, పొడి, సానిటరీ వేస్ట్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

### గ్రామాల్లో ఉన్న కంపోస్ట్ షెడ్ లను ఖచ్చితంగా వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

స్వచ్ఛ గ్రామం సురక్షిత జల వాయువుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో వ్యర్థాల నిర్వహణ సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించాలని, తడి, పొడి, సానిటరీ వేస్ట్ నిర్వహణపై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు స్వచ్ఛ గ్రామం సురక్షిత జల వాయువు కార్యక్రమం నిర్వహణపై సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నేటి నుండి ఈ నెల 5 వ తేదీ వరకు రోజూ వారీగా స్వచ్ఛ గ్రామం సురక్షిత జల వాయువు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమం యొక్క ఆవశ్యకతను అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై ప్రజలకు క్షేత్ర స్థాయిలో సరైన విధంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామపంచాయతీలు రియూస్, రెడ్యూస్, రెఫ్యూస్, రీసైక్లింగ్ విధానాన్ని అవలంబించి ప్రతి ఒక్కరూ చెత్తను తగ్గించే విధంగా చేయాలని సూచించారు.



కంపోస్టు షెడ్లలో తడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారుచేసి పొడి చెత్తను విభజించి స్క్రాప్ డీలర్లకు విక్రయించి గ్రామపంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రోజున దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఆవరణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు చల్లని మజ్జిగను అందజేసి సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విఆర్ ఫౌండేషన్‌కు చెందిన పురెళ్ళ గంగాధర్ మరియు ముంబై వాస్తవ్యులు గుగ్గిళ్ళ రాజవ్వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్, భక్తుల సేవలో భాగంగా ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు,కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, సరళ, మల్కాపురం ప్రశాంత్, మోత్కుపల్లి శ్రీనివాస్ యాదవ్, వాసాల హరిప్రసాద్, గోట్టే నవీన్, గణేష్ తదితరులు పాల్గొని భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.






# ప్రజావాణి దరఖాస్తులను తమ డివిజన్ పరిధిలోనే సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలి




### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజావాణి దరఖాస్తులను ఆయా డివిజన్ పరిధిలోనే సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, వ్యయప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి రావద్దుస్థానిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ఇన్‌చార్జ్) ఎన్.వి. గిరి, జిల్లా పరిషత్ సీఈఓ చందర్‌లతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 105 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్‌లలో కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా డివిజన్‌ల పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత డివిజన్ కార్యాలయాల్లోనే సమర్పించి పరిష్కారం పొందాలని సూచించారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం అనవసరంగా వ్యయప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని, స్థానిక స్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణిలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన యెల్ల రాంరెడ్డి తండ్రి యెల్ల మల్లారెడ్డి, నాగుల మనోహర్ తల్లి లస్మవ్వ గారు, తునికి హన్మండ్లు వడదెబ్బకు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సర్పంచ్ ఊరడీ సునీత రాజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నడిగోట్ల హరికృష్ణ ఉపసర్పంచ్ మహేష్, మాజీ జడ్పీటీసీ మ్యకల రవి, వార్డు సభ్యులు, బాణాల రాజు, ఎరుకల కిషన్ రెడ్డి, పార్టీ నేతలు ముత్త మహేష్, మెరుగు శ్రీనివాస్, కట్ట తిరుపతి, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ పార్వతి కనకయ్యగౌడ్, అంజిగౌడ్, ఎరుకల రాజిరెడ్డి అనుముల మల్లేశం, ఏల్ల శ్రీనివాస్ రెడ్డి, యూరడి అభిలాష్, కార్తీక్, తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.

**భద్రకాళి చెరువులోకి మురుగునీరు చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.**

**భద్రకాళి చెరువు, పూడికతీత, మాడవీధుల నిర్మాణ పనుల పురోగతిపై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు, కుడా చైర్మన్ తో కలసి సమీక్ష**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భద్రకాళి చెరువు అభివృద్ధి, పూడికతీత పనులు, ఆలయ మాడవీధుల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువులోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మురుగునీరు చేరకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండలోని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదలతో కలసి వివిధ శాఖల అధికారులు, సంబంధిత ఏజెన్సీల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భద్రకాళి చెరువుకు గేట్ల ఏర్పాటు, చెరువు పూడికతీత, ఆలయ మాడవీధుల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, భద్రకాళి చెరువుకు అవసరమైన గేట్లను వారం రోజుల్లోగా తెప్పించి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని భద్రకాళి చెరువులోకి మురుగునీరు చేరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే కాపువాడ ప్రాంత ప్రజలకు వరద ముప్పు తలెత్తకుండా ముందస్తుగా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ మాడవీధుల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి భక్తులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్



బాజ్‌పాయి మాట్లాడుతూ, ప్రాధాన్యత కలిగిన పనులను గుర్తించి అధికారులు సమన్వయంతో వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా భద్రకాళి ఆలయ మాడవీధులకు సంబంధించిన స్టోన్ వర్క్ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ, వరంగల్ రైల్వే గేట్ వైపు ఉన్న ఇరుకు మార్గం ద్వారా వరద నీరు భద్రకాళి చెరువులోకి ప్రవహించే అవకాశం ఉందని తెలిపారు. ఆ మార్గాన్ని విస్తరించడం ద్వారా వరద నీటి ప్రవాహానికి అనుకూల పరిస్థితులు కల్పించవచ్చని సూచించారు. సమావేశంలో సాగునీటి పారుదల శాఖ అధికారులు ఎస్ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్‌కుమార్, డీఈ మధుసూదన్‌రెడ్డి, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలి**

**టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులను పూర్తి చేసుకున్నప్పటికీ వారి యొక్క సర్టిఫికెట్లను కళాశాలల నుండి విద్యార్థులు తీసుకోలేనటువంటి దుస్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నదని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు తెలియజేశారు. కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని,విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నదని గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే అనుసరించడం సరికాదని అన్నారు.వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేకపోతే విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతుందని తెలియజేశారు. విద్యార్థులు నిరుద్యోగులను మోసం చేసినందుకే టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని మరొకసారి అదే పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి తప్పదని అన్నారు.

# అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం





**లబ్ధిదారులతో గృహప్రవేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇళ్ల గృహప్రవేశాల మహోత్సవం సోమవారం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అడ్లూరి ఎస్సీ కాలనీ, వార్డు నంబర్-2లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణిలతో కలిసి లబ్ధిదారులు పెరుమాళ్ల లింగం, ఎల్లవ్వల నూతన గృహంలో గృహప్రవేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో, కామారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సహకారంతో సొంత ఇంటి కలను సాకారం చేసుకున్న లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. గృహ నిర్మాణాలను విజయవంతంగా పూర్తిచేసుకుని గృహప్రవేశం నిర్వహించుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులు తమ సొంతింటి కలను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్, తహసీల్దార్, సంబంధిత



శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆదిలాబాద్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆదిలాబాద్‌లో నేడు జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి ఆదిలాబాద్ చేరుకొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జూన్ 2న నిర్వహించనున్న అధికారిక జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదిలాబాద్ జిల్లాకు చేరుకున్నారు. జిల్లాకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి పెన్‌గంగ అతిథి గృహం ప్రాంగణంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పోలీసు బలగాలు ఆయనకు క్రమశిక్షణతో కూడిన 'గార్డ్ ఆఫ్ ఆనర్' సమర్పించాయి. ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించి, వారిని అభివందించారు. పుష్పగుచ్ఛాలతో స్వాగతించిన కలెక్టర్, డీఎస్పీ పోలీసు గౌరవ వందన స్వీకరణ అనంతరం, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీసు యంత్రాంగం (డీఎస్పీ) ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా, సాదరంగా ఆహ్వానం పలికారు.



# జిల్లా పోలీస్ శాఖలో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి





**హోదా చిహ్నాలు అలంకరించిన, పదోన్నతులు బాధ్యతలను మరింత పెంచుతాయి అని నూతన ఏఎస్ఐలకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ ఐ) లుగా పదోన్నతి పొందిన ఇద్దరు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించి, నూతన హోదా చిహ్నాలను అలంకరించారు. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పండరి గౌడ్, తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు చెందిన వై. రాజేందర్‌లు హెడ్ కానిస్టేబుల్ హోదా నుంచి ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేయగా, ఎస్పీ వారికి నూతన హోదా చిహ్నాలను అలంకరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా, మరింత బాధ్యతాయుతమైన సేవలను అందించేందుకు అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖలో కష్టపడి, నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం మరియు పదోన్నతులు తప్పకుండా లభిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. పదోన్నతి పొందిన అధికారులు తమ నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాఖకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.